
నృత్య ప్రదర్శనలో కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు


స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీ ఈటల రాజేందర్


సర్కిల్ కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి


మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మేయర్ అజయ్‌యాదవ్

త్రివర్ణ శోభితం

78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు, కాలేజీలు, అనాథాశ్రమాలు, చర్లపల్లి కారాగారం, వివిధ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. పలు స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చిన్నా,పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుని వారి విగ్రహాలు, చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం


ఉప్పల్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కార్పొరేటర్ రజితారెడ్డి


మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి


వినాయకనగర్ చౌరస్తాలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి


ఈస్ట్ సుధానగర్‌లో కార్పొరేటర్ సునీతాశేఖర్‌యాదవ్


పీర్జాదిగూడలో డిప్యూటీ మేయర్ శివకుమార్‌గౌడ్


విష్ణుపురికాలనీలో కార్పొరేటర్ శ్రవణ్


వార్డు కార్యాలయం వద్ద కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్


రామంతాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ శ్రీవాణి


హబ్సిగూడ డివిజన్‌లో కార్పొరేటర్ చేతన హరీష్


కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి


నాచారం ఎర్రకుంటలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్


కుషాయిగూడలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి


హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ ప్రభుదాస్


కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్


చర్లపల్లి కేంద్ర కారాగారంలో సంతోష్‌కుమార్‌రాయ్


విద్యార్థులతో సీపీ సుధీర్‌బాబు


ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం వద్ద..


కాప్రా తహసీల్దార్ కార్యాలయంలో..


శిశుమందిర్ పాఠశాలలో మాజీ కార్పొరేటర్ పావనీరెడ్డి


ఎల్లారెడ్డిగూడ అనురాగ్ దివ్యాంగుల స్కూల్‌లో..


స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో బబుల్జ్ స్కూల్ విద్యార్థులు


నాచారం అకాడమీ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో..


డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్‌లో చైర్మన్ నవనీతరావు


జాతీయ జెండా ఆవిష్కరణలో విద్యాజ్యోతి స్కూల్ విద్యార్థులు


లోటస్ ల్యాప్ స్కూల్ విద్యార్థులు


ఈసీఐఎల్ వద్ద ఎండీ అనురాగ్‌కుమార్



అల్వాల్ గీతా హైస్కూల్‌లో..


ఉప్పల్ క్యాబ్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో..


కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ మహేశ్‌కుమార్



ఎన్‌ఎఫ్‌సీ గ్రౌండ్స్‌లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ డాక్టర్ కోమల్‌కపూర్


కుషాయిగూడ అసోసియేషన్ కార్యాలయం వద్ద..


మౌలాలి ఉల్ఫత్‌నగర్ మదర్సాలో..


యాప్రాల్ బస్టాండ్ ఆవరణలో బీజేపీ నేతలు


గౌతంనగర్ చౌరస్తాలో..


ఉత్తమ్‌నగర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న సురేష్‌యాదవ్


మచ్చబొల్లారంలో జెండా వందనం చేస్తున్న బీజేపీ శ్రేణులు

ఉత్తమ మున్సిపల్ కమిషనర్‌గా త్రిలేశ్వర్‌రావు

మేడిపల్లి: పీర్జాదిగూడ నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఉత్తమ సేవలందిస్తున్న త్రిలేశ్వర్‌రావు ఉత్తమ కమిషనర్‌గా ఎన్నికయ్యారు. ఈ మేరకు 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పట్నం మహేందర్‌రెడ్డి ఎంఎల్‌సీ, జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ రాధికాగుప్తా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ఈ అవార్డు రావడానికి సహకరించిన నగరపాలక సంస్థ నాయకులు, ప్రజలు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ ప్రదీప్

కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్ పద్మశాలి టౌన్‌షిప్‌లో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈసీఐఎల్‌లోని సూర్య ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో షుగర్, బీపీ, కొలెస్ట్రాల్ వంటి సాధారణ పరీక్షలు నిర్వహించారు. జనరల్ సర్జన్ డాక్టర్. ప్రదీప్ నేతృత్వంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి దాదాపు 150 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సూర్య హస్పిటల్స్ ఎండీ డాక్టర్ జగదీష్‌బాబు, స్థానికులు పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి చేయూత

ఉప్పల్ : 78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రియల్ విజన్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్, రియల్ విజన్ ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో లయన్స్ క్లబ్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు 25 మంది రక్తదానం చేయగా.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీనటుడు సురేష్ హాజరయ్యారు. అనంతరం ఫౌండేషన్‌కు రూ.లక్ష చెక్కును అందజేశారు. రియల్ విజన్ అధినేతలు గౌరీపతిరావు, బాలాజీ, ఎల్లా కృష్ణ, సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

మల్కాజిగిరి: మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో 9 వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈనెల 19 వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. మొదటిరోజు ప్రభాత ఆరాధన, అభిషేకసేవ, కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, సాయంత్రం విశ్వక్సేన ఆరాధన, దీక్షా స్వీకరణ, అంకురార్పణ పూజా కార్యక్రమాలు నిర్వహించామని ప్రధాన అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు ప్రకటించారు. ఆలయ ఈవో రవీందర్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

ఉచిత అంబులెన్స్ ప్రారంభం

అంబులెన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి : అరుంధతి ఆసుపత్రిలో ఉచిత వైద్యసేవలు పొందేందుకు మల్కాజిగిరి ప్రజలకు అంబులెన్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. తన తల్లి పేరున ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తనను గెలిపించిన మల్కాజిగిరి ప్రజలకు సేవ చేయాలన్న తపనతోనే ప్రారంభించామన్నారు.

పౌరులందరికీ సమానంగా రాజ్యాంగ ఫలాలు

సాక్షి, సిటీబ్యూరో: ఉప్పల్‌లో స్వరూప్‌నగర్‌లోని టీఎల్‌సీ చర్చి వేదికగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ 10వ డివిజన్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి 'స్వతంత్ర భారత దేశ రాజ్యాంగ ఫలాలు పౌరులందరికీ సమానంగా అందాలని ఆకాంక్షించారు.

పుస్తకావిష్కరణ

రామంతాపూర్ : ప్రముఖ రచయిత గోపాలకృష్ణ రచించిన భారత కీర్తి మూర్తులు పుస్తకాన్ని గురువారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ ఆవిష్కరించారు. గోపాలకృష్ణ మాట్లాడుతూ.. వందేమాతరం గీత రచయిత బంకించంద్రచటర్జీ జనగణమన సృష్టికర్త రవీంద్రనాథ్ ఠాగూర్, త్రివర్ణ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్యలకు భారత ప్రభుత్వం భారతరత్న అవార్డును ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్

ర్యాపిడో బైక్ ద్వారా డెలివరీ చేస్తున్న వైనం

ఉప్పల్ : గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండ జిల్లా, నకిరేకల్‌కు చెందిన షేక్ సయ్యద్ (19) నారపల్లి నుంచి మదాపూర్‌కు రాపిడో బుక్ చేసుకున్నారు. నారపల్లి వద్ద ఓ వ్యక్తిని ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని దుర్గం చెరువు వైపు వెళ్తుండగా.. ఉప్పల్ సీఎంఆర్ షాపింగ్‌మాల్ వద్ద దిగి, ఈ పార్శిల్‌ను దుర్గం చెరువు వద్ద ఓ వ్యక్తికి ఇవ్వాలని చెప్పాడు. మాదాపూర్‌లోని లష్ కేఫ్‌లో డెలివరీ చేయమని చెప్పడంతో అనుమానం వచ్చి ఉప్పల్ పోలీస్ స్టేషన్‌కు పార్శిల్‌ను తీసుకొచ్చి చూడగా.. 40 గ్రాముల ఎండు గంజాయి బయటపడింది. దీంతో పోలీసులు రంగలోకి దిగి గంజాయి రిసీవర్ బోడ శశికాంత్ (29) దీపక్, రాకేష్‌రెడ్డి (22)ని అదుపులోకి తీసుకుని విచారించగా.. ర్యాపిడో బైక్‌ల ద్వారా గంజాయిని సప్లయ్ చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. వరంగల్ చెందిన సాత్విక్, సుబ్బారావు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు.